# R - 20

# DISTRICT COMMON EXAMINATION BOARD

## సంగ్రహణాత్మక మదింపు - I - 2018 - 2019

## పరిసరాల విజ్ఞానం

(తెలుగు మీడియం)

తరగతి : 5) (గరిష్ఠ మార్కులు : 50) (సమయం : 2-30 గం॥

| విద్యా ప్రమాణాలు | I విషయావగాహన | II ప్రశ్నించడం పరికల్పనలు చేయడం | III ప్రయోగాలు క్షేత్ర పరిశీలనలు | IV సమాచార నైపుణ్యాలు & ప్రాజెక్టు పని | V బొమ్మలు గీయడం పటనైపుణ్యాలు | VI ప్రశంస విలువలు జీవవైవిధ్యం | మొత్తం |
|---|---|---|---|---|---|---|---|
| ప్రశ్నల సంఖ్య | 1-5 | 6 | 7 | 8 | 9 | 10 | |
| కేటాయించిన మార్కులు | 20 | 5 | 5 | 10 | 5 | 5 | 50 |
| పొందిన మార్కులు | | | | | | | |
| గ్రేడు | | | | | | | |

విద్యార్థి పేరు ........................................................................ క్రమ సంఖ్య ....................

I) విషయావగాహన. (20 మార్కులు)

1. ఏదైనా ఒక ప్రశ్నకు సమాధానం వ్రాయుము? 5

అ) వానపాములు, సాలెపురుగులు, పాములు మొదలగునవి రైతుయొక్క మిత్రులు అని ఏవిధంగా చెప్పగలవు?

(లేదా)

ఆ) మనుషులు జీవించటానికి నదులమీద ఏవిధంగా ఆధారపడతారు?

2. క్రింది ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి?

అ) జంక్ ఫుడ్ మనం తినరాదు. ఎందుకు? 3

[ Turn Over...

ఆ) మన శరీరంలో కన్ను చాలా ప్రాధాన్యమైనటువంటి అవయవము. ఎందుకు? 2

3. ఈ క్రింది ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి? 5 x 1 = 5

అ) మనిషి సాధారణ జీవితంలో ఉపయోగపడే జంతువుల పేర్లు వ్రాయండి?

ఆ) జ్ఞానేంద్రియాల పేర్లు వ్రాయండి?

ఇ) వ్యవసాయం అంటే ఏమిటి?

ఈ) మనము కూరగాయలను ఎక్కడ నుండి తెచ్చుకుంటాము?

ఉ) మనము ఏఏ కూరగాయలను పచ్చివి తింటాము?

4. ఈ క్రింది వాటిని జతపరచండి. $5 \times 1/2 = 2\frac{1}{2}$

| | | |
|---|---|---|
| 1. దున్నుట | ( ) | అ) జంక్ ఫుడ్ |
| 2. రుచి | ( ) | ఆ) వ్యాధులు |
| 3. లేస్ ప్యాకెట్ | ( ) | ఇ) నాలుక |
| 4. దోమలు | ( ) | ఈ) ఊపిరితిత్తులు |
| 5. గాలి | ( ) | ఉ) పొలము |

5. ఈ క్రింది ఖాళీలను పూరించండి. $5 \times 1/2 = 2\frac{1}{2}$

అ) మధ్యాహ్న భోజన పథకములో వారానికి పెట్టే గుడ్ల సంఖ్య ......................

ఆ) మనం సబ్బుతో చేతులు శుభ్రపరచుకోవాలి ..............................కు ముందు తరువాత.

ఇ) చెంచుల యొక్క గుడిసెలను .............................. అంటారు.

ఈ) పొలం దున్నటానికి .............................. ను ఉపయోగిస్తారు.

ఉ) మన జిల్లా యొక్క పేరు ..............................

## II) ప్రశ్నించడం, పరికల్పనలు చేయడం (5 మార్కులు)

6. ఈ క్రింది ప్రశ్నలలో ఏదైనా ఒక ప్రశ్నకు జవాబు రాయండి.

అ) కిరణ్ సన్నగా మరియు బలహీనంగా ఉంటాడు. అతడు ఆటలోగాని, చదువులోగాని చురుకుగా పాల్గొనలేదు. అతను ఎల్లప్పుడు వ్యాధుల బారినపడుతూ ఉంటాడు. ఎందుకు ఇలా జరుగుతుంది?

[ Contd...3

(లేదా)

ఆ) రహీమ్ కడుపునొప్పితో బాధపడుతున్నాడు. అందుకు కారణం ఏమై ఉంటుంది? ఒకవేళ నువ్వు డాక్టర్‌వి అయితే రహీమ్‌ను ఏమి ప్రశ్నలు అడుగుతావు?

**III) ప్రయోగాలు మరియు క్షేత్ర పరిశీలనలు : (5 మార్కులు)**

**7) ఈ క్రింది వానిలో ఏదైనా ఒక ప్రశ్నకు సమాధానము వ్రాయండి.**

అ) మీ దగ్గరలో ఉన్నటువంటి తోటనుగాని, నర్సరీనిగాని, పార్కునుగాని సందర్శించండి. మీరు చూసినటువంటి మొక్కలను ఈ క్రింది పట్టికలో పూరించండి.

| పూలు ఇచ్చే మొక్కలు | పండ్లు ఇచ్చే మొక్కలు | అలంకరణ మొక్కలు |
|---|---|---|
| | | |

(లేదా)

అ) మీ దగ్గరలో మాంసం అమ్మే దుకాణానికి వెళ్ళి, వాటి శరీరం లోపల ఉండే అవయవాలను గుర్తించి వ్రాయండి?

**IV) సమాచార నైపుణ్యాలు మరియు ప్రాజెక్టు పనులు. (10 మార్కులు)**

**8. ఈ క్రింది ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము?** **2 x 5 = 10**

అ) జంతువుల పేర్లను రాసి, వాటివల్ల కలిగే ఉపయోగాలను క్రింది పట్టికలో పూరించండి

| వరుస సంఖ్య | జంతువుల పేర్లు | ఉపయోగాలు |
|---|---|---|
| | | |

**[ Turn Over...**

ఆ) మీ తరగతి గదిలోని ఐదుగురు విద్యార్థుల చెవులను పరిశీలించండి. వాళ్ళ చెవుల ఆకారాలన్నీ ఒకేవిధంగా ఉన్నాయా? లేదా తేడాలు ఉన్నాయా? పట్టికలో పూరించండి.

| వరుస సంఖ్య | విద్యార్థి పేరు | చెవుల ఆకారం |
|---|---|---|
| | | |

**V) బొమ్మలు గీయడం మరియు పట నైపుణ్యాలు : (5 మార్కులు)**

9. ఈ క్రింది ప్రశ్నలలో ఏదైనా ఒక ప్రశ్నకు సమాధానం వ్రాయుము.

అ) ఆహార పిరమిడ్ యొక్క బొమ్మను గీయండి?

(లేదా)

ఆ) మానవుని తల బొమ్మను గీసి, అందులో జ్ఞానేంద్రియాలను గుర్తించండి?

**VI) ప్రశంస విలువలు, జీవవైవిధ్యం : (5 మార్కులు)**

10. ఈ క్రింది ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము.

అ) నీ యొక్క భావనలో ఆరోగ్యవంతమైన మానవుడు అంటే ఎవరు? 3

ఆ) ఈ భూమిని పచ్చగా ఉంచడం కోసం నీ వంతు కృషి ఏమి చేసావు? 2